క్లుప్తంగా

శాస్త్రవేత్తలుగా ఎదగాలి



విద్యార్థులు తయారు చేసిన పరికరాలను పరిశీలిస్తున్న డీఈవో దేవరాజ్

ఒంటిమిట్ట : విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని కడప జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈవో) దేవరాజ్ అన్నారు. మంగళవారం జాతీయ శాస్త్రవేత్తల దినోత్సవం సందర్భంగా ఒంటిమిట్టలోని శ్రీ సాయి భారతీ హైస్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించిన నమూనాలను పరిశీలించి, అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌వీఆర్ పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్, శ్రీ సాయి భారతీ హైస్కూల్ కరస్పాండెంట్ రామ తులసీ, హెడ్ మాస్టర్ సుబ్బరామయ్య, ఉపాధ్యాయులు సురేష్, పద్మా పాల్గొన్నారు.

3న మండల సర్వసభ్య సమావేశం

రాజంపేట టౌన్ : మండల సర్వసభ్య సమావేశాన్ని మార్చి 3వ తేదీ ఉదయం 10:30 గంటల నుంచి స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బాలమునుస్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలాధ్యక్షుడు వై.వెంకటనారాయణ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని ఎంపీడీఓ కోరారు.

సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ

రామాపురం : మండలంలోని బండపల్లె పంచాయతీ వెంకటరెడ్డిగారిపల్లె, కసిరెడ్డిగారిపల్లె పంచాయతీలోని సూర్యనారాయణపురం, నల్లగుట్టపల్లె పంచాయతీలోని కొత్తపల్లిలో గ్రామ సచివాలయాలను మంగళవారం ఎంపీడీఓ హైదర్‌వలీ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులు, ఉద్యోగుల హాజరు పట్టిక, పలు రికార్డులను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా పెట్టుకోవాలని, ప్రజల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామస్థాయిలో పరిష్కారం కాని సమస్యలను మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళితే వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు.

స్కేటింగ్‌లో సత్తా చాటిన విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ రమేష్, ఎస్‌జీఎఫ్ కడప జిల్లా సెక్రటరీ శారద

రైల్వేకోడూరు : ఫిబ్రవరి 20 నుంచి 22 వరకు విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. పోటీల్లో కడప జిల్లా తరపున బాలికల యూ–19 విభాగంలో గురుదేవ వశిష్ట విద్యార్థిని ఎస్.అఫ్రిన్ రెండు బంగారు పతకాలు, ఒక రజతం గెలుపొంది, ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిందన్నారు. బాలుర విభాగంలో పి.కార్తికేయ కాంస్య పతకం కైవసం చేసుకున్నట్టు మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ వై.రమేష్ తెలిపారు. అలాగే యూ–19, ఎస్‌జీఎఫ్ కడప జిల్లా సెక్రటరీ సి.శారద విద్యార్థులను అభినందించారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

చిన్నమండెం : మండల పరిధిలోని చిన్నర్సుపల్లె గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలంపై దాడులు నిర్వహించామన్నారు. జూదం ఆడుతున్న ఐదు మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.95 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

దర్గాను దర్శించుకున్న వక్ఫ్ బోర్డు జిల్లా అధ్యక్షుడు



దర్గాలో సమాల్ బాషా

రాయచోటి టౌన్ : పట్టణంలోని దర్గాను వక్ఫ్ జిల్లా అధ్యక్షుడే హజరత్ సమాల్ బాషా దర్శించుకున్నారు. మంగళవారం రాత్రి దర్గాకు వచ్చిన ఆయన్ను దర్గా కమిటీ ఘన స్వాగతం పలికింది. అనంతరం ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయన వెంట వక్ఫ్ బోర్డు డైరెక్టర్లు జాకీర్ హుస్సేన్, నవరంగ హుస్సేన్ అహమ్మద్ ఉన్నారు.

నేడు శివ పార్వతుల కల్యాణోత్సవం

పెద్దతిప్పసముద్రం: స్థానిక శ్రీ పార్వతీ సమేత విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శివ పార్వతుల కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు ససగరం పట్టాభిరామయ్య తెలిపారు. శివుని జన్మ నక్షత్రం, ఆరుద్ర జన్మ నక్షత్రం సందర్భంగా జరిగే కల్యాణోత్సవానికి భక్తులందరూ హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

- సర్ సీవీ రామన్‌కు ఘనంగా నివాళి
- వైజ్ఞానం ఉట్టిపడేలా ప్రయోగాలు ప్రదర్శన
- విద్యార్థులకు వక్తృత్వ పోటీలు
- బహుమతులు అందజేసిన నిర్వాహకులు



ఓబులవారిపల్లె: బహుమతులు అందజేస్తున్న దృశ్యం



రాజంపేట రూరల్‌లో..



సంబేపల్లె: జెడ్పీహెచ్‌లో...



చిట్వేలి: జిల్లా పరిషత్ పాఠశాలలో..



సిద్దవటం: సీవీ రామన్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు



రాయచోటి టౌన్: సీవీ రామన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం



నందలూరు జెడ్పీ హెచ్ఎస్‌లో...



రైల్వేకోడూరు అర్బన్: ప్రయోగాన్ని పరిశీలిస్తున్న పంజం



పుల్లంపేట: బహుమతులు అందజేస్తున్న దృశ్యం



గాలివీడు: బహుమతులు అందజేస్తున్న టీచర్లు

రైల్వేకోడూరు అర్బన్ : పట్టణంలోని హెచ్ఎంఎం హైస్కూల్, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలల విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల మేధోశక్తి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. మంగళవారం నేషనల్ సైన్స్‌డే పురస్కరించుకొని విద్యార్థినీ, విద్యార్థులు పలు సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. డాల్ఫిన్‌డెల్ హైస్కూల్‌లో జిల్లా వ్యసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, డైరెక్టర్ సృజని, సాయిబాలాజీ హైస్కూల్‌లో ఎంఈఓ పోతురాజు రామయ్య, సిల్వర్ బెల్స్‌లో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వినూత్న తరహాలో పలు అంశాలపై చేసిన ప్రయోగాలు వారి మేధోశక్తిని తెలియజేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా మానవుని శరీర అవయవ పనితీరు, వాతావరణ, పర్యావరణ, అగ్నినిరోధకం, విద్యార్థినీలు తయారుచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఐటీఎస్‌లో...

రాజంపేట : ఏఐటీఎస్‌లో ప్రపంచ సైన్స్ డేను మంగళవారం టచ్‌స్టోన్ నేతృత్వంలో నిర్వహించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ సస్టెనబుల్ ఫ్యూచర్ అనే అంశంపై వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో మొదటి బహుమతి ప్రసన్నలక్ష్మి, ద్వితీయ బహుమతి రహిత్య గెలుపొందరన్నారు. ఈ సందర్భంగా వైస్‌చైర్మన్ చొప్పాఎల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్‌పట్ల అవగాహన కలిగి మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారాయణ, హెచ్‌అండ్ఎస్ విభాగాధిపతి డా.బాలనాగేంద్రప్రసాద్, టచ్‌స్టోన్ ఇన్‌చార్జి విజయ్‌కుమార్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నందలూరులో..

నందలూరు జెడ్పీహైస్కూల్‌లో జాతీయ సైన్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జి హెచ్ఎం శివశంకర్‌రెడ్డి, సరోజినిదేవి, రాగసుధ వారి ఆధ్వర్యంలో చేపట్టారు. భారతదేశ ప్రఖ్యాత శాస్త్రవేత్త సర్ సీవీరామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన , వక్తృత్వ, డ్రాయింగ్, క్విజ్ పోటీలు, సైన్స్ ప్రాజెక్టులు, ప్రయోగం అంశాలపై సైన్స్ ఫేర్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. న్యాయనిర్ణేతలు రౌఫ్‌బాషా, చక్రపాణి వ్యవహరించారు.

ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదగాలి

సిద్దవటం : ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి ఖ్యాతి తీసుకురావాలని బెటాలియన్ జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం భాస్కర్ తెలిపారు. మండలంలోని ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో మంగళవారం జాతీయ సైన్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ శంకరయ్య మాట్లాడుతూ రామన్ ఎఫెక్టు గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో సమీర్ బాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

ఓబులవారిపల్లె : మండలవ్యాప్తంగా మంగళవారం సైన్స్ డే సందర్భంగా పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. మంగంపేట ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ పద్మజ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్ సివి రామన్ పుట్టినరోజును పురస్కరించుకొని జాతీయ సైన్స్ డేను నిర్వహిస్తామన్నారు. మండల స్థాయిలో జరిగిన సైన్స్ మేళాలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంతో పాల్గొన్నారు. విభిన్నమైన ప్రాజెక్టులు విద్యార్థులు తయారు చేసుకొని ప్రదర్శించారు. గెలుపొందిన వారికి ఎంఈఓ పద్మజ బహుమతులు అందించారు. అలాగే మండల కేంద్రంలోని శ్రీ రిషీ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో కరస్పాండెంట్ టి.యువరాజు ఆధ్వర్యంలో సైన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : మండలంలోని ఏపీ ఆదర్శ పాఠశాల, పీవీజీపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టి.కమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అనంతంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి విద్యార్థి శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, పరిశోధనలు ద్వారా కొత్తకొత్త ఆవిష్కరణలు తీసుకురావాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, గంగనపల్లి వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయచోటిలో..

రాయచోటి టౌన్ : ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలని, అప్పుడు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెరుగుతుందని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు విద్యార్థులకు సూచించారు. మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ డే సందర్భంగా సీవీ రామన్ శాస్త్రీయ వైజ్ఞానిక రంగంలో భారతదేశ కీర్తిబావుటాను ఎగరవేసిన రోజు ఫిబ్రవరి 28 అన్నారు. అందుకే ఆ రోజును ఇప్పటికీ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు జాతీయ సైన్స్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పి.ఖాదర్ బాషా, తౌఫిక్ అలీ, జి. వెంకటరమణ, డి.పవన్ కుమార్ పాల్గొన్నారు.

భవిష్యత్తులో విజ్ఞాన శాస్త్రవేత్తలుగా..

విద్యార్థులను విద్యార్థి దశ నుంచి సైన్స్‌పై మక్కువ పెంచి భావి భారత శాస్త్రవేత్తలుగా తీర్చి దిద్దాలని డైట్ ఉన్నత పాఠశాల కమిటీ అధ్యక్షుడు గువ్వల యోగానంద బాబు ఉపాధ్యాయులకు సూచించారు. జాతీయ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను ప్రధానోపాధ్యాయురాలు శ్యామలతో కలసి పరిశీలించారు.

గాలివీడులో..

గాలివీడు : నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలని ఆర్డీఓ రంగస్వామి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి.రెడ్డన్న ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. అగస్త్యా ఫౌండేషన్ సౌజన్యంతో బైక్‌పై సైన్స్ అనే కార్యక్రమం నిర్వహించి విద్యార్థులచేత అనేక ప్రయోగాలు చేపట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ దైవాదీనం, టాటా పవర్ మేనేజింగ్ డైరెక్టర్ మహ్మద్ అలీ, ఉపాధ్యాయులు సదాశివుడు, నరేంద్ర నాయక్, కవిత, అగస్త్యా రీజనల్ మేనేజర్ దశరథ్, ఐఎంటీ మోహన్, రెడ్డి శేఖర్‌లు పాల్గొన్నారు.

రాజంపేట రూరల్‌లో..

రాజంపేట రూరల్ : జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను మంగళవారం పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా పాఠశాలలలో ముందుగా సర్ సీవీ రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు నివాళి అర్పించారు. అదే విదంగా విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. అందులోని విజేతలకు మెమొంటోలు, షీల్డులు అందజేశారు. పట్టణ శివార్లలోని శాన్వి ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో కరస్పాండెంట్ కొండూరు శరత్‌కుమార్‌రాజు ఆధ్వర్యంలో, రాజు హైస్కూల్‌లో హెచ్ఎం కె.రఘురామరాజు ఆధ్వర్యంలో, నారాయణ పాఠశాలలో ప్రిన్సిపల్‌లో గీతా ఆధ్వర్యంలో విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిట్వేలిలో..

చిట్వేలి : పాత చిట్వేలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. మొదటగా సర్ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ సైన్స్ డే ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వపోటీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : విద్యార్థులు చిన్ననాటి నుంచే శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలలో మంగళవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినూత్నంగా ప్రదర్శించిన సైన్స్ నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనతో విద్యార్థులలో దాగి వున్న సృజనాత్మకత శక్తి వెలుగులోకి వస్తుందన్నారు. వ్యాస రచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

నమ్మకానికి మరోపేరు సీఎం జగన్

- ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

చిట్వేలి : రాష్ట్రంలో నమ్మకానికి నిలువెత్తు నిదర్శనంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిలిచారని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్‌కే కల్యాణ మండపంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొరముట్ల మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్ళి మన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతోపాటు గత ప్రభుత్వం చేయని అభివృద్ధి, మన ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. ఎల్లో మీడియా మన ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి, లింగం లక్ష్మీకర్, ఎంపీపీ చంద్ర, బుజ్జమ్మ, సుధాకర్ రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పిల్లలు, తల్లుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపండి

- అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించిన ఆర్డీఓ, ఐసీడీఎస్ పీడీలు



మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ ధనలక్ష్మి

లక్కిరెడ్డిపల్లి : పిల్లలు, తల్లుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు అంగన్‌వాడీ కార్యకర్తలపైనే ఆధారపడి ఉంటుందని ఆర్డీఓ రంగస్వామి, ఐసీడీఎస్ పీడీ ధనలక్ష్మిలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వెలుగు కార్యాలయ భవనంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుస్థిర లక్ష్యాలపై అంగన్‌వాడీ కేంద్రం, సెక్టార్లవారీగా నివేదికలను విశ్లేషించి నూరు శాతం కానివారందరూ నూరుశాతం పూర్తిచేసి లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్టును ముందంజలో ఉండేలా చేయాలన్నారు. అలా చేయనివారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లలు, తల్లుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా మూడు రకాలుగా విభజించామన్నారు. రక్తహీనత, వయస్సుకు తగ్గ బరువులేని పిల్లలు, వయస్సుకు తగ్గ ఎత్తులేని పిల్లలు.. ఈ మూడింటినీ సాధించుటకు అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు లిస్టుల పంపిణీ



ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

పెనగలూరు : మండలంలో ఎమ్మెల్సీకి అర్హులైన ఓటర్ల లిస్టుల జాబితాను ఓటరుదారులకు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ శ్రీధర్ రావు తెలిపారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్‌ఓలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు 841 మంది ఓటర్లుగా ఉన్నారన్నారు. గ్రామాలవారీగా వీఆర్‌ఓలకు ఓటర్ల లిస్టను అందజేశారు. ప్రతి ఓటరుకు ఈ ఫామ్‌ను అందించి వారివద్ద సంతకం చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ చంద్ర మోహన్ రెడ్డి, సర్వేయర్ ఓబయ్య, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

భక్త సంజీవరాయుడికి ప్రత్యేక పూజలు



ఒంటిమిట్ట: ప్రత్యేక అలంకరణలో సంజీవరాయుడు

ఒంటిమిట్ట : ఆంధ్ర భద్రాద్రిగా విరజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామలయం ఎదురుగా కొలువు తీరిన భక్త సంజీవరాయుడికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పాలు, పెరుగు, పసుపు గంధం, తేనె, కొబ్బరినీళ్లతో పాటు సుగంధ పరిమల ద్రవ్యాలతో అభిషేకించారు. నూతన వస్త్రాలు, పుష్ప మాలలు, వనమాలలతో అలంకరించి నైవేద్యం సమర్పించి సహస్రనామార్చనలు, ఆకు పూజ, హనుమాన్ చాలీసా పారాయణంతోపాటు మహా మంగళహారతీ ఇచ్చారు.

అంజనేయుడికి భక్తుల పూజలు

రైల్వేకోడూరు అర్బన్ : పట్టణంలోని టోల్‌గేట్, గాంధ్లవీధిలో వెలసిన భక్తాంజనేయస్వామి ఆలయాలలో మంగళవారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునుంచే భక్తులు ఆలయానికి వచ్చి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, స్వాముల వారికి ఆకుపూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

మదనపల్లె సిటీ: స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో కంప్యూటర్ అప్లికేషన్స్ అధ్యాపక పోస్టుకు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ క్రిష్ణావేణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్‌సీ కంప్యూటర్స్, ఎంటెక్ కంప్యూటర్ సైన్సు, ఎంసీఏ చేసిన వారు పీజీలో 55 శాతం మార్కుల ఉండాలన్నారు. పీహెచ్‌డీ, నెట్, ఏపీ సెట్‌లో అర్హత సాధించిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అభ్యర్థులు మార్చి 5లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సేవ చేయటంలోనే ఆత్మ సంతృప్తి

రాజంపేట రూరల్ : సేవ చేయటం ద్వారా ఎంతో ఆత్మ సంతృప్తి లభిస్తుందని అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ సిరాజుద్దీన్ అభిప్రాయపడ్డారు. స్థానిక కార్యాలయంలో అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పేద ముస్లిం బాలురకు ఉచిత ఒడుగుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం బాలురకు డాక్టర్ ఇక్బాల్ వైద్యసేవలు అందించారు. ఒడుగులు చేయించుకున్న బాలురకు సిరాజుద్దీన్ పౌష్టికాహారం, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌జీ ఇనాయత్ పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్‌డే



కేక్ కట్ చేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

రాజంపేట రూరల్ : టైలర్స్ డే సందర్భంగా స్థానిక జౌళీ బజారులోని సాయి హరిత టైలర్స్ షాపులో మంగళవారం కేశవయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరాములు, ప్రతినిధులు తిరుపాలు, సుబ్బరాయుడు, కృష్ణ, మురళీ, శివ, అక్బర్, రాము, వెంకట్, చంద్ర, నాగేష్, బాలకృష్ణ, కాలేష్‌తోపాటు పలు టైలర్స్ షాపు యజమానులు పాల్గొన్నారు.

పన్నులు వంద శాతం వసూలు చేయాలి

లక్కిరెడ్డిపల్లె : ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేసి గ్రామ పంచాయతీల అభివృద్ధికి పాటుపడాలని జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని లక్కిరెడ్డిపల్లె వార్డు సచివాలయంతో పాటు చెత్త సేకరణ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సమయం పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ పట్నాయక్, సర్పంచ్ అహల్య, ఉప సర్పంచ్ రాజారెడ్డి ఉన్నారు.

వెన్నపూసను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

చిన్నమండెం : వైఎస్ఆర్‌సీపీ బలపరిచిన రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మద్దతు తెలిపి తమ ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రవీంద్రారెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఏజాస్ అలీఖాన్, అంజనప్ప, ఎంపీటీసీలు రమేష్, శ్యామ్, సర్పంచులు నజీర్ అహమ్మద్, లక్ష్మిరెడ్డి, రమణ, అఫ్రోజ్, ఉపసర్పంచ్ సుదర్శన్‌బాబు, నాయకులు జయశంకర్ రెడ్డి, మధు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

గాలివీడులో..

గాలివీడు : వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైస్ ఎంపీపీ యదుభూషన్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం మండల కేంద్రంలో వారు గ్రాడ్యుయేట్ ఓటర్లకు సంబంధించిన ఇంటింటికి వెళ్ళి ఓటర్లను కలుసుకొని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న పలు సంక్షేమాభివృద్ధి పనులకు సంబంధించి వారికి తెలియజేసి, అదేవిధంగా పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రమేష్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బారెడ్డి, భరత్, వెన్నపూస టీమ్ సభ్యులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రీతి మరణంపై న్యాయ విచారణ జరిపించాలి

- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విద్యార్థినుల కొవ్వొత్తుల ర్యాలీ



మానవహారంగా ఏర్పడిన నేతలు, విద్యార్థినులు

రాయచోటి అర్బన్ : మెడికో ప్రీతి మృతిపై ప్రభుత్వం వెంటనే న్యాయవిచారణకు ఆదేశించాలని ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం రాత్రి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రీతి ఆత్మకు శాంతి కలగాలంటూ పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రీతి కేసును తెలంగాణ ప్రభుత్వం న్యాయ విచారణ చేయించి, దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. నిందితులు ఎంతటివారైన వదిలిపెట్టకూడదన్నారు. ర్యాలీలో గిరిజన సమాఖ్య జిల్లానేత విశ్వనాథనాయక్, లంబాడా సంఘం నేత శంకర్‌నాయక్, ఓపిడిఆర్ నేత ఈశ్వర్, పౌరహక్కుల సంఘం నేత రవిశంకర్, రెడ్డెయ్య, మహిళా సంఘం నాయకురాలు ఝాన్సీలక్ష్మి, ఎమ్మార్పీస్ మండల నేత రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కాగా కొవ్వొత్తుల ర్యాలీకి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ సంఘీభావం తెలిపారు.

బెటాలియన్‌లో ఉచిత వైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్యుడు విద్యాసాగర్‌రెడ్డి

సిద్దవటం : మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్టు కమాండెంటు ఎన్. శ్రీనివాసరావు తెలిపారు. కడపకు చెందిన విద్యాసాగర్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని కమాండెంటు ప్రారంభించారు. వైద్య శిబిరంలో డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి ఆర్థోపెడిక్, డాక్టర్ ఎన్. శ్రీలక్ష్మి డయాబెటాలజిస్టులు బెటాలియన్‌లో ఉన్న పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, బెటాలియన్ పరిసర ప్రాంతాల ప్రజలకు దాదాపు 228 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారన్నారు. కార్యక్రమంలో బెటాలియన్ అడిషనల్ కమాండెంటు కె. ప్రభుకుమార్, అసిస్టెంట్ కమాండెంటు వెంకటరెడ్డి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, కడప, బెటాలియన్ యూనిట్ ఆసుపత్రుల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిగ్రస్తులకు చేయూతనిద్దాం



పౌష్టికాహారం అందజేస్తున్న దృశ్యం

సంబేపల్లె : టీబీ వ్యాధిగ్రస్తులను ఆదరించి వారికి చేయూతనిద్దామన్న కలెక్టర్ పిలుపుమేరకు పెద్దబిడికిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి సహకారంతో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్రకార్యదర్శి చిదంబర్‌రెడ్డి గ్రామంలోని వ్యాధిగ్రస్తురాలి పౌష్టిక ఆహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్తులు ఎటువంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం ఉచితంగా ఖరీదైన మందులను పంపిణీ చేస్తుందన్నారు. మందులు వాడి వ్యాధిని నయం చేసుకోవాలని కోరారు. మండల ఉపాధ్యక్షుడు రవీంద్రనాయుడు, వైద్యసిబ్బంది ఉన్నారు.